ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23.12.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈరోజు కొత్తగా నియమితులైన 71 వేల మందికి రోజ్ గార్ మేళాలో నియామక పత్రాలు అందచేస్తారు.
2. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చే నెట్వర్క్ లను, వ్యవస్థలను ధ్వంసం చేయాలనీ భారత కువైట్ దేశాలు అంగీకరించాయి.
3. గ్రామీణ ప్రాంతాల ముఖచిత్రం మారెంతవరకు మన దేశం అభివృద్ధి చెందిన దేశం కాలేదని ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్కద్ అన్నారు.
4. ఈరోజు జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటున్నారు.

**PM-ROZGAR MELA**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కొత్తగా నియమితులైన 71 వేల మందికి రోజ్ గార్ మేళాలో నియామక పత్రాలు అందచేస్తారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. దేశ వ్యాప్తంగా 45 ప్రదేశాల్లో రోజ్ గార్ మేళా జరుగుతుందని ఆకాశవాణి విలేకరి తెలియచేస్తున్నారు. 2022 అక్టోబర్లో ప్రారంభమైన రోజ్గార్ మేళాల పరంపర లో ఇంతవరకు జాతీయ స్థాయిలో 50 నగరాల్లో 13 మేళాలు నిర్వహించారు . ఈ కార్యక్రమాల్లో లక్షలాది నియామక పత్రాలను యువజనులకు పంపిణీ చేసి వివిధ ప్రభుత్వ విభాగాలు మంత్రిత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ దిశగా ముందడుగు వేశారు . కొత్తగా నియమితులైన అభ్యర్థులు హోమ్ వ్యవహారాలు, తపాలా, ఉన్నత విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆర్థిక సేవలు మొదలైన విభాగాలు మంత్రిత్వ శాఖలలో ఉద్యోగాల్లో చేరుతారు . యువజనులకు ఉపాధి కల్పన అత్యధిక ప్రాధాన్యత అన్న ప్రధానమంత్రి వాగ్దానాన్ని నెరవేర్చేందుకు రోజ్ గార్

కార్యక్రమాన్ని రూపొందించారు . జాతి నిర్మాణంలో , స్వీయ సాధికారత సాధనలో యువజనులకు అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించారు.

NSD

## INDIA-KUWAIT-TERRORISM:

సరిహద్దు ఆవాల నుంచి వచ్చే ఉగ్రవాదంతో సహా అన్ని రకాల ఉగ్రవాదాలను భారత కువైట్ దేశాలు నిర్ద్వన్ద్వముగా ఖండించాయి . ఉగ్రవాదానికి నిధులు సమకూర్చే నెట్వర్క్ లను వ్యవస్థలను నిర్వీర్యం చేయాలని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసి వారికి వివిధ దేశాల్లో ఉన్న ఆశ్రయాలను కూడా నాశనం చేయాలని రెండు దేశాలు అంగీకరించాయి . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కువైట్ సందర్శించిన సందర్భంగా ఉగ్రవాద వ్యతిరేక చర్యలు సైబర్ భద్రత తీవ్రవాద వ్యాప్తి మొదలైన వాటిని ఎదుర్కొనేందుకు సహకారాన్ని మరింతగా పెంపొందించాలని అంగీకరించారు . ఈ సందర్భంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక సంయుక్త ప్రకటన చేస్తూ రెండు దేశాల మధ్య ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో సహకారాన్ని పెంపొందించాలని అంగీకరించాలని చట్టాల అమలు మనీ లాండరింగ్ నిరోధం మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధం ఇతర అంతర్జాతీయ నేరాలను అదుపు చేసేందుకు మరింత బలమైన చర్యలు తీసుకోవాలని అంగీకరించాలని పేర్కొంది. ఉగ్రవాదం కోసం సైబర్ , స్పేస్ వినియోగం సామాజిక సామరస్యాన్ని దెబ్బ తీసేందుకు జరిగే ప్రయత్నాలను అడ్డుకోవాలని కూడా అంగీకరించారు. భారత్ అధ్యక్ష బాధ్యతలో కువైట్ , షాంఘై సహకార సంస్థలో కొత్త సభ్య దేశంగా చేరడం పట్ల హర్షం ప్రకటించిన భారత్ యునైటెడ్ నేషన్స్ లోనూ ఇతర బహుళపక్ష వేదికల పైన రెండు దేశాల మధ్య ఉన్న సమన్వయం పట్ల కూడా హర్షం ప్రకటించింది.

NSD

## JITENDRA SINGH

సుపరిపాలన పద్ధతులపై జాతీయ శిక్షణ శిబిరాన్ని కేంద్ర సిబ్బంది ప్రజా ఫిర్యాదులు పింఛనుల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు . అన్ని మంత్రిత్వ శాఖలు విభాగాలకు చెందిన అధికారులు ఈ శిబిరంలో పాల్గొంటారు . స్వచ్ఛత

క్యాంపెయిన్ ఫోర్ పాయింట్ ఓ కార్యక్రమంలో ఉత్తమ పద్ధతులపై ఒక ప్రదర్శన కూడా డాక్టర్ సింగ్ ప్రారంభిస్తారు . వివిధ మంత్రిత్వ శాఖలు విభాగాలు తమ తమ శాఖల్లో స్వచ్ఛత ప్రచారంలో భాగంగా సాధించిన విజయాలు ఉత్తమ పద్ధతులను ప్రదర్శించడంతో పాటు ఒక అంచనా నివేదికను కూడా సమర్పిస్తాయి . నాలుగవ సుపరిపాలన వారోత్సవాల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక సందేశం ఇస్తూ సుపరిపాలన దేశ ప్రగతికి కీలకమని అన్నారు. పారదర్శకమైన సమర్థవంతమైన జవాబుదారీతనంతో కూడుకున్న పాలన యంత్రాంగం దేశంలో ఎంతగానో అవసరమని అటువంటి యంత్రంగా ఉంటేనే ప్రజల సంక్షేమం అభివృద్ధికి పని చేయగలుగుతుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

NSD

**PM CHRISTMAS CELEBRATIONS**

న్యూఢిల్లీలో ఈరోజు క్రిస్మస్ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారు. క్యాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. క్రైస్తవ సమాజానికి చెందిన కార్డినల్స్ బిషప్స్ ప్రముఖ నాయకులతో ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడతారు దేశంలో క్యాథలిక్ చర్చి కేంద్ర కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరు కావడం ఇదే మొదటిసారి.

NSD

**VP-CHAUDHARY CHARAN SINGH AWARDS**:

వ్యవసాయం గ్రామీణ అభివృద్ధికి వెన్నెముక వంటిదని గ్రామీణ పరిస్థితులు , ముఖచిత్రం మారేంతవరకు దేశం అభివృద్ధి చెందిన దేశం కాలేదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ అన్నారు నిన్న న్యూఢిల్లీలో 2024 చౌదరి చరణ్ సింగ్ పురస్కార గ్రహీతలతో మాట్లాడుతూ ... ఉపరాష్ట్రపతి గ్రామీణ అర్థ వ్యవస్థ మెరుగుదల రైతు అతని కుటుంబం తమ ఉత్పత్తుల మార్కెటింగ్, సముదాయాలను పెంపొందించడంలో పాత్ర కలిగి ఉంటేనే సాధ్యపడుతుందని చెప్పారు. చౌదరి చరణ్ సింగ్ వారసత్వాన్ని వ్యవసాయ రంగం అభివృద్ధికి

వినియోగించుకోవాలని గ్రామీణ అభివృద్ధికి రైతు సంక్షేమానికి సమ్మిళిత అభివృద్ధికి అవిశ్రాంతంగా ఆయన కృషి చేశారని చెప్పారు . భారత అర్థవ్యవస్థ పెరుగుదల గురించి ప్రస్తావిస్తూ మన దేశం ప్రస్తుతం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థని జపాన్ , జర్మనీ అంటే ముందుకి సాగి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించనిందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే అన్ని పక్షాల్లో బాధ్యత ఉండడంతో పాటు భావ ప్రకటనకు సంభాషణలకు కూడా చోటు ఉండాలని ఆయన అన్నారు . పార్లమెంటరీ వేత్తలు జవాబుదారీతనంతో వ్యవహరించాలని పిలుపునిస్తూ ఉపరాష్ట్రపతి ప్రతి ఒక్కరూ కూడా ప్రజల పట్ల తమకున్న బాధ్యతను అంకిత భావాన్ని ఎప్పటికప్పుడు గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

NSD

## NATIONAL FARMERS' DAY

ఈరోజు జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటున్నారు దేశ అభివృద్ధి పెరుగుదలకు రైతులు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈరోజు జరుపుకుంటారు ఆహార భద్రత సుస్థిరమైన గ్రామీణ అర్థ వ్యవస్థలు దేశ వ్యవసాయ వారసత్వం కాపాడడంలో రైతులు పోషించే కీలక పాత్రను గుర్తు చేసేందుకు కూడా ఇది దినోత్సవం జరుపుకుంటారు . రైతుల కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం వారి సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం సుస్థిరమైన వ్యవసాయ పెరుగుదల కోసం అనేక చర్యలు తీసుకుంది.

NSD

## **FPIs**:

డిసెంబర్ నెలలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఇంతవరకు 26 వేల కోట్ల రూపాయలకు పైగా భారత్ పెట్టుబడి మార్కెట్లలో పెట్టారు. డిపాజటరీల గణాంకాల ప్రకారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత ఈక్విటీ మార్కెట్లలో ఇంతవరకు 21 వేల 789 కోట్ల రూపాయలు రుణ మార్కెట్లో 4646 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది గత కొద్ది నెలల్లో భారీగా పెట్టుబడులు ఉపసంహరించిన విదేశీ పెట్టుబడిదారులు నవంబర్లో ఈక్విటీ మార్కెట్ నుంచి 21

వేల 612 కోట్ల రూపాయలు ఉపసంహరించారు . అక్టోబర్లో 94,17 కోట్ల రూపాయల ఉపసంహరణ జరిగింది. అయితే సెప్టెంబర్ మాసంలో తొమ్మిది నెలల్లోనే అత్యధికంగా ఈక్విటీ మార్కెట్లోకి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు 57 వేల 724 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు.

NSD

**IMD-WEATHER**:

హిమాచల్ ప్రదేశ్ , జమ్మూ కాశ్మీర్ , లడాఖ్ , గిల్గిట్, బల్టిస్తాన్ , ముజఫరాబాద్ లో ఈరోజు తీవ్రమైన చలి నెలకొంటుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది . రాత్రిపూట తెల్లవారుజామున హర్యానా , ఒడిశా , పశ్చిమ బెంగాల్ లో హిమాలయ సానువుల దిగువ ప్రాంతాలు సిక్కిం , రాజస్థాన్ , మణిపూర్ లో ఘట్టమైన పొగ మంచు అలుముకుంటుందని కూడా తెలుస్తోంది. రానున్న రెండు రోజుల పాటు మేఘాలయ , నాగాలాండ్ , మిజోరంలో కూడా ఇదే పరిస్థితులు నెలకొంటాయి. ఈరోజు రాయలసీమ , కోస్తా ఆంధ్ర ప్రదేశ్ లో ఉరుములతో కూడిన జల్లులు పడతాయని కూడా వాతావరణ శాఖ హెచ్చరించింది.

NSD

**ISRAELI AIRSTRIKE**:

గత 24 గంటల్లో గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ జరిపిన విమాన దాడుల్లో కనీసం 32 మంది పాలస్తీనీయులు మరణించారు. మరో 54 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియజేస్తుంది ఇజ్రాయిల్ కు హమస్ కి మధ్య కాల్పుల విరమణ కోసం అంతర్జాతీయ మధ్యవర్తులు చిరకాలంగా ప్రయత్నం చేస్తున్న తరుణంలో ఈ విమాన దాడులు జరిగాయి . ఖతార్ ఈజిప్ట్ అమెరికా మధ్యవర్తిత్వముతో రెండు పక్షాల మధ్య పరోక్ష చర్చలు గత వారం దోహాలో జరిగాయి.

NSD

**ROZGAR MELA**

Mr. Modi will also address the gathering on the occasion. Our Correspondent reports that the Rozgar Mela will be organized at 45 locations across the country. The Rozgar Mela was launched in October 2022 and 13 such melas have been organized at national level in 50 cities so far. Lakhs of appointment letters have been issued to youth in these melas marking a step towards filling the vacant posts in various government departments and Ministries. The new recruits will join Ministries and Departments like Home Affairs, Posts, Higher Education, Health and Family Welfare, Financial Services, among others. Rozgar Mela is a step towards fulfilment of the commitment of the Prime Minister to accord highest priority to employment generation amongst youth. It is providing meaningful opportunities to the youth for their participation in nation building and self-empowerment.

**INDIA-KUWAIT-TERRORISM**:

India and Kuwait have unequivocally condemned terrorism in all its forms and manifestations, including cross-border terrorism. The two countries also called for disrupting terror financing networks and safe havens and dismantling of terror infrastructure. During Prime Minister Narendra Modi's visit to Kuwait, both sides discussed ways to promote cooperation on counter-terrorism operations, cybersecurity and prevention of radicalisation. A joint statement released by the Ministry of External Affairs said that the two countries agreed to enhance cooperation in counter-terrorism operations. It said, both sides also agreed to strengthen cooperation in law enforcement, anti-money laundering, drug-trafficking, and other transnational crimes. The joint statement said, India and Kuwait discussed ways and means to promote cooperation in cybersecurity, including prevention of the use of cyberspace for terrorism, radicalisation, and for disturbing social harmony. India welcomed Kuwait as a new entrant in the SCO during its presidency, and also appreciated the excellent coordination between the two sides in the UN and other multilateral forums.

**VP-CHAUDHARY CHARAN SINGH AWARDS**:

Vice President Jagdeep Dhankar said that Agriculture is the spine of rural development and until the rural landscape changes, the country cannot aspire to be a developed nation. During an interaction with the recipients of the Chaudhary Charan Singh Awards 2024 in New Delhi, Mr. Dhankhar

said that the village economy can look up only when the farmer and their family are involved in marketing, value addition, and generating clusters to become self-sufficient. The Vice President lauded the extraordinary legacy of Chaudhary Charan Singh, emphasizing his relentless dedication to rural development, farmers' welfare, and inclusive growth. Talking about India's economic trajectory, Mr. Dhankhar added that India is currently the fifth-largest global economy and is on track to become the third-largest, ahead of Japan and Germany. He also underscored the essence of democracy stating that for any democracy to succeed, expression and dialogue must go hand in hand with great responsibility on both sides. Calling for accountability among Parliamentarians he said that everyone must think and generate a sense of responsibility with the obliged people.

<><><>

**JITENDRA SINGH**

Minister of State of Personnel, Public Grievances and Pensions, Dr. Jitendra Singh, will inaugurate the National Workshop on Good Governance Practices in New Delhi today. Officials from all ministries and departments will participate in the workshop. Dr. Singh will also inaugurate an exhibition on best practices of the Swachhata Campaign 4.0 curated by different ministries and departments along with the release of the assessment report. On the occasion of the 4th Good Governance Week, Prime Minister Narendra Modi, in his message, said that good governance holds the key to the nation's progress. He added that it is a vital aspect to provide a transparent, efficient, and accountable administration that works for the overall welfare and betterment of people.

<><><>

**FPIs**:

Foreign investors pumped in over 26,000 crore rupees into the Indian capital markets so far in December. As per the depositories data, the foreign portfolio investors or FPIs, pumped in 21,789 crore rupees into the Indian equities markets and 4,646 crore rupees into the debt market, taking the total net investment into the Indian capital markets to 26,435 crore rupees. This comes after heavy outflows in the last few months. The overseas investors pulled out 21,612 crore rupees from equities markets in November and 94,017 crore rupees in October. Interestingly, September had marked a nine-month high for FPI inflows in equities, with an investment of 57,724 crore rupees. So far this year, FPIs have made a net

investment of 6,770 crore rupees into equities and 1,11,704 crore rupees into the debt markets, taking the total investment into the Indian capital markets to nearly 1.2 lakh crore rupees in 2024.

**NATIONAL FARMERS' DAY**

The National Farmers' Day is being observed across the nation today.The day honours the contributions of farmers to the nation's growth and development. It also serves as a reminder of the crucial role farmers play in ensuring food security, sustaining rural economies, and preserving the agricultural heritage of the country. Recognizing the vital role of farmers, the government has taken several initiatives to support their socio-economic upliftment and ensure sustainable agricultural growth.

**PRIME MINISTER** Christmas celebrations

Prime Minister Narendra Modi will attend the Christmas celebrations in New Delhi today. The event is being hosted by the Catholic Bishops' Conference of India. The Prime Minister will interact with key leaders from the Christian community, including Cardinals, Bishops and prominent lay leaders of the Church.This is the first time the Prime Minister will attend such a programme at the Headquarters of the Catholic Church in the country.

<><><>

**UDAAN YATRI CAFE**

In a major relief for fliers and air passengers, the Ministry of Civil Aviation has announced the launch of "Udaan Yatri Cafe", an eatery outlet at the airport for providing basic essentials like food and water at affordable and reasonable rates. The one-of-its kind initiative is being launched at Kolkata airport on a pilot basis and if it turns successful, it will be replicated at other airports across the country, managed by the Airports Authority of India.

**IMD-WEATHER**:

The India Meteorological Department (IMD) has forecast cold wave conditions in parts of Himachal Pradesh, Jammu-Kashmir, Ladakh, Gilgit, Baltistan and Muzaffarabad for today. According to IMD, dense fog conditions are likely to prevail during late night and early morning hours in Haryana, Odisha, Sub-Himalayan West Bengal, Sikkim, Rajasthan, and

Manipur today. Similar conditions are also expected in Meghalaya, Nagaland, Mizoram, and Assam for the next 2-3 days. The Weather department predicted thunderstorm accompanied by rainfall is expected over Rayalseema, and coastal Andhra Pradesh today. The IMD said that Delhi-NCR is likely to experience smog and shallow fog during the evening and night hours over the next two days. According to IMD, Light to moderate rainfall is likely over Delhi and its neighbouring states, including Uttar Pradesh, Punjab, Haryana and Rajasthan due to Western disturbance.

**ISRAELI AIRSTRIKE**:

Israeli airstrikes have killed at least 32 Palestinians and wounded 54 others across the Gaza Strip in the past 24 hours, according to Gaza's Health Ministry. The latest airstrikes come as international mediators work to secure a long-awaited ceasefire between Israel and Hamas. Indirect talks between the two sides, mediated by Qatar, Egypt, and the US, were held last week in Doha. One of the latest Israeli strikes hit a school housing displaced people in Gaza City and killed at least eight, according to Gaza’s Health Ministry.